

తయారు చేసిన వారు


డా. టి. భువనేశ్వరి, డా. ఎస్.కె. ఓట్ట,
డా. విద్యా రాజేంద్రన్, డా. పి. ఎలిళ్ ప్రవీణ,
డా. ఆర్. ఆనందరాజ, డా. సుజీత్ కుమార్ మరియు డా. ఎస్. అళవండి.


తెలుగు అనువాదము


డా. పూర్ణిమ, డా. జె. శ్యాం దయాళ్ మరియు డా. ఎం. మురళీధర్



ప్రచురితము
నేషనల్ సర్వేయిలన్స్ ప్రోగ్రామ్ ఫర్ ఆక్వాటిక్
అనిమల్ డిసీసెస్ (ఎన్.ఎస్.పి.ఎ.ఎ.డి)



*మరింత సమాచారం కోసం సంప్రదించండి :*

**డైరెక్టర్**

**ICAR** - సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్

(భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి)

75, శాంతోమ్ హైరోడ్, ఆర్. ఎ. పురం, చెన్నై - 600 028.

ఇమెయిల్ : director@ciba.res.in    వెబ్‌సైట్ : www.ciba.res.in

ఫోను : +9144 2461 7523

**(Direct) EPBX :** +9144 2461 8817, 2461 6948   ఫాక్స్ : : 9144 2461 0311



CIBA Extension Series No. : 50
(Translated)


# అక్యూట్ హెపటోపాంక్రియాటిక్ నెక్రోసిస్ వ్యాధి / ఆర్లీ మార్టలిటి సిండ్రోమ్ (ఎ.హెచ్.పి.ఎస్.డి / ఇ ఎం ఎస్)




ఐ.సి.ఎ.ఆర్ - సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్

(భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి)

75, శాంతోమ్ హైరోడ్, ఆర్. ఎ. పురం, చెన్నై - 600 028

**2017**

## అక్యూట్ హెపటోపాంక్రియాటిక్ నెక్రోసిస్ వ్యాధి / ఆర్లీ మార్టలిటి సిండ్రోమ్ (ఎ.హెచ్.పి.ఎన్.డి / ఇ ఎం ఎస్)

ప్రస్తుతం అక్యూట్ హెపటోపాంక్రియాటిక్ నెక్రోసిస్ వ్యాధి (ఎ.హెచ్.పి.ఎన్.డి) అత్యంత ముఖ్యమైన వ్యాధి. రొయ్యలసాగులో స్టాకింగ్ చేసిన మొదటి 35 రోజులు లోపల అధిక మరణాలు కలుగచేయు ముప్పుగ పరిణమించినది. ఈ వ్యాధి సాధారణంగా సముద్ర మరియు ఉప్పు నీటిలో కనిపించే ప్రత్యేకమైన విబ్రియో పారాహీమోలిటికస్ బాక్టీరియా వలన కలుగుతుంది. ఇప్పటి వరకు ఈ వ్యాధి ఇంకా భారతదేశంలో కనుగొనబడలేదు.

### ఎహెచ్ పి ఎన్ డి / ఇ ఎం ఎస్ యొక్క లక్షణాలు ఏమిటి?

- సాధారణంగా రొయ్యల సాగుకు స్టాకింగ్ చేసిన మొదటి 35 రోజులు లోపల అధిక మరణాలు సంభవిస్తాయి.
- మరణించుటకు సిద్ధంగా వున్న రొయ్యలు చెరువు దిగువనకు చేరుతాయి.
- రోగ ప్రభావిత రొయ్యలలో గుల్ల మెత్తబడుట మరియు పాక్షికంగా లేదా పూర్తి ఖాళీ జీర్ణకోశము ఉండవచ్చు.
- వర్ణద్రవ్యం నష్టం కారణంగా తరుచుగా హెపటోపాంక్రియాటిస్ (హెచ్ పి) పాలిపోయి రంగుమారి తెల్లగా కనిపిస్తుంది.
- రొయ్యలలో హెచ్ పి గణనీయంగా కుంచించుకుపోయి చిన్నగ లేదా రంగు మారివుంటుంది.
- హెపటోపాంక్రియాటిస్‌ను చేతి బ్రొటనవేలు మరియు వేళ్లమధ్య సులభంగా నలుపలేకపోవుట
- హెపటోపాంక్రియాటిస్ లోపల కొన్నిసార్లు నల్లని మచ్చలు లేదా చారికలు కనిపించవచ్చును.



టి.సి.బి.ఎస్ ప్లేట్‌లో బాక్టీరియా యొక్క పెరుగుదల







ఎ.హెచ్.పి.ఎన్.డి. ప్రభావితం చేసిన రొయ్య కణజాలం
కర్టెసీ : లాక్ ట్రాన్

### ఎహెచ్ పిఎన్ డి / ఇ ఎం ఎస్ నిరోధించడం ఎలా?

- చెరువులను క్రమం తప్పకుండా, ప్రత్యేకించి రొయ్యల సాగు ప్రారంభ దశలో పరిశీలించాలి.
- జీవ భద్రతా చర్యలు ఖచ్చితంగా పాటించాలి. రిజర్వాయర్ చెరువులు, పక్షివలలు (ఫెన్సింగ్) మొదలైనవి ఉపయోగించాలి.
- సాధారణ జలవనరుల నుండి నీటి వినియోగము నివారించాలి.
- చెరువులలో స్టాక్ చేసేముందు, రొయ్య పిల్లలను పిసిఆర్ పద్ధతి ద్వారా ఎ.హెచ్.పి.ఎన్.డి వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించాలి.
- రొయ్యల మేత సరైన మోతాదులో అందించాలి. అదనపు మేత వేయడం మానాలి.
- రొయ్యల సాగులో బయోఫ్లాక్ సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించిన, ఎ.హెచ్.పి.ఎన్.డి వ్యాధి నివారించడంలో తోడ్పడుతుంది.
- రొయ్యలను తిలాపియా (జిలేబి) చేపలతో పాటు సాగు చెయ్యడం ద్వారా ఉత్పన్నమయ్యే ఆకుపచ్చ నీరు, బాక్టీరియా రోగకారక వ్యాధులు సంభవించకుండా తగ్గించేందుకు సహాయం చేస్తుంది.



బయోఫ్లాక్

- రీసర్కులేటింగ్ లేదా సున్నా నీటి మార్పిడి పద్ధతులు అనుసరించడము వలన వ్యాధి సంఘటనలు నివారించవచ్చు.

### రైతులు ఏదైనా కొత్త వ్యాధులు నిర్ధారించడానికి సిబాను సంప్రదించాలి.

రైతులు రొయ్యలను చెరువులలో పెంచుతున్నప్పుడు ఎ.హెచ్.పి.ఎస్.డి పోలిన లక్షణాలు కనిపించిన యెడల, వారు పూర్తి విచారణ మరియు నిర్ధారణ కోసం సిబాను సంప్రదించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. మరణించిన మరియు ఘనీభవించిన నమూనాలు ఈ వ్యాధి నిర్ధారణ ప్రక్రియలో ఉపయోగించలేము. ఇప్పటివరకు భారతదేశంలో ఎ.హెచ్.పి.ఎస్.డి నిర్ధారించబడలేదు. కనుక ఇ.ఎం.ఎస్ వంటి కేసులపై పూర్తిగా లోతైన పరిశోధనలు అవసరము. ఎ.హెచ్.పి.ఎస్.డి రూఢియైన యెడల, చెరువులో నీటిని క్లోరినేషన్ ద్వారా వ్యాధికారక క్రిములను నశింపచేయాలి. క్లోరినేషన్ చేసిన నీటిని అచేతనం చేసిన తరువాత మాత్రమే చెరువు నుంచి బయటకు విడుదల చేయాలి.